Telugu Bhakti Pages

www.telugubhakti.com

రాగము - కళ్యాణి - ఆదితాళము

నను బ్రోవుమని చెప్పవే - సీతమ్మ తల్లీ!
నను బ్రోవుమని చెప్పవే

నను బ్రోవుమని చెప్పు నారీశిరోమణి-
జనకునికూఁతురా! జననీ జానకమ్మ॥ ॥నను॥

ప్రక్కనుజేర్చుక - చెక్కిలి నొక్కుచుఁ
జక్కగ మరుకేళి సొక్కియుండెడి వేళ॥ ॥నను॥

ఆద్రిజావినుతుఁడు - భద్రగిరీశుఁడు
నిద్రమేల్కొనువేళ - నెలఁతరో బోధించి॥ ॥నను॥

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/